## క్లుప్తంగా

### 28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

మామిడికుదురు: ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ ఆరో తేదీ వరకు మామిడికుదురు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం జరుగుతుందని గ్రంథాలయాధికారి ఎ.సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకు కథలు చెప్పడం, కథలు చదవడం, చిత్ర లేఖనం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మామిడికుదురు పరిసర ప్రాంతాలకు చెందిన పాఠశాల విద్యార్థులు ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అంబాజీపేట: స్థానిక గంగలకుర్రు మలుపు వద్ద వేంచేసిన విజయ గణపతి ఆలయంలో వినాయక ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామికి గరిక పూజ, ప్రత్యేక అభిషేకాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం వద్ద భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

### విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

మలికిపురం: మండలంలోని గూడపల్లి కొప్పిడి వారి మెరక ప్రాథమికోన్నత పాఠశాల జెడ్పీ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన సందర్భంగా పాఠశాల విద్యార్థులను చేర్పించుటలో భాగంగా శుక్రవారం ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన మౌలిక వసతులు, తగిన ఫలితాలు ఉంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

### స్పౌజ్ పింఛన్లకు కటాఫ్ తేదీ తొలగించాలి

మామిడికుదురు: పింఛను పొందుతున్న భర్తను కోల్పోయిన భార్యలకు ఆ పింఛన్ బదిలీ చేసే అవకాశాన్ని పునరుద్ధరించడం హర్షణీయమని మామిడికుదురు చెందిన కూటమి నేత యాలి శ్రీనివాస్ చెప్పారు. ఆయన శుక్రవారం మామిడికుదురులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్పౌజ్ పెన్షన్లకు విధించిన కటాఫ్ తేదీని తొలగించి అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు అందించాలన్నారు. కటాఫ్ తేదీ వల్ల అర్హత కలిగిన వారు ఎంతో మంది పింఛన్ పొందే అవకాశం కోల్పోతున్నారన్నారు. వితంతువులకు, వికలాంగులకు పింఛన్ ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగించాలన్నారు.

### అయ్యప్ప ఆలయంలో పారాయణ


మలికిపురం అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు దంపతులు

మలికిపురం: మలికిపురం ఎత్తు వంతెన వద్ద నూతనంగా నిర్మించిన హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం మాలికా పురత్తమ్మ అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అంతకు ముందు పారాయణ నిర్వహించారు. తొలుత కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతుల ఆలయంలో అయ్యప్పస్వామికి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే దంపతులకు శాలువాలతో స్వాగతం పలికారు. ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద కాపు, వర్తక సంఘం నాయకులు మిరియాల హనుమంతరావు, దెందుకూరి రాంబాబు రాజు, అన్నంనీడి సుబ్బారావు, గణేష్, అంతర్వేదిపాలెం పుల్లయ్య, పేరాబత్తుల దొరబాబు, పిండి సత్యనారాయణ, బొక్కా గోవిందు పాల్గొన్నారు.

### మజ్జిగ చలివేంద్రం ప్రారంభం


పోతవరంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం: రోజురోజుకీ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో రహదారుల వెంట దాతలు చలివేంద్రాలు ప్రారంభించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. పోతవరంలోని టింబర్ డిపో వద్ద దైవాల రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏటా సమ్మర్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న రాంబాబును అభినందించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా అనాథ ఆశ్రమానికి రాంబాబు కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, తోలేటి సత్తిబాబు, సాధనాల జేడీ, పప్పుల సాయిబాబు, తాటికాయల శ్రీను, వెంకటేష్, యడ్ల ఏసు, అన్నాబత్తుల అనుబాబు పాల్గొన్నారు.


నగరంలో నిర్వహించిన మలేరియా దినోత్సవ ర్యాలీ


తాటిపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది


సఖినేటిపల్లిలో ర్యాలీ


పెదపళ్లలో మలేరియా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

# అందరిలో మార్పుతోనే నివారణ

- ఘనంగా ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం
- గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించిన పీహెచ్‌సీ సిబ్బంది

పి.గన్నవరం: అందరిలో మార్పుతోనే మలేరియా వ్యాధి నివారణ సాధ్యమవుతుందని నాగుల్లంక పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక మణి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాగుల్లంక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా అంతం మనతోనే అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కీటక జనిత వ్యాధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో ట్రైనీ డాక్టర్లు, ఎంపీహెచ్ఈఓ ఎ.నాగరాజు, పీహెచ్ఎన్ ఎంఎస్ఎస్ కుమారి, ఎంపీహెచ్ఎస్ బీవీవీఎస్ఎన్ మూర్తి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**తాటిపాకలో..**

రాజోలు: మలేరియాను పూర్తిగా నిర్మూలన చేసేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తాటిపాక పీహెచ్‌సీ వైద్యాధికారి మానస సుప్రియ అన్నారు. శుక్రవారం తాటిపాక పీహెచ్‌సీ వద్ద ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కీటక జనిత వ్యాధుల నివారణ చర్యలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణకు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు పీహెచ్‌సీలు, ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా నిర్వహిస్తున్నారన్నారు. మలేరియా దినోత్సవం పురస్కరించుకుని తాటిపాకలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ ఎం.ఎలిజబెత్, పీహెచ్ఎన్ ఎ.సత్యవతి, సబ్ యూనిట్ ఆఫీసర్ యు.రాజశేఖర్ ఎంపీహెచ్ఓ కె.త్రినాథరావు, హెల్త్ సూపర్‌వైజర్ మద్దాల శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ త్రినాథ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మలేరియాపై అవగాహన కల్పిస్తున్న వీరవల్లిపాలెం పీహెచ్‌సీ సిబ్బంది

**నగరంలో..**

మామిడికుదురు: దోమల నిర్మూలనతోనే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.స్వర్ణలత పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి స్వర్ణలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సత్యవతి, పీహెచ్ఎన్ విజయకుమారి, సూపర్‌వైజర్ సత్యనారాయణ, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**సఖినేటిపల్లిలో..**

సఖినేటిపల్లి: మలేరియా అంతం మనతోనే, అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందంటూ నినాదంతో సఖినేటిపల్లి, రామేశ్వరం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ఆయా ఏరియాల్లో వైద్య సిబ్బంది ర్యాలీలు చేశారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని సిబ్బంది పై ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సఖినేటిపల్లిలో వైద్యాధికారి సీహెచ్ దుర్గా కావ్య ఆధ్వర్యంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ, దోమల నిర్మూలనకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జనావాసాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. సీహెచ్ఓ ఎస్‌వీఎన్ మూర్తి, సిబ్బంది పీఎల్ఎన్ స్వామి, డి.లలిత కుమారి, ఎ.సరస్వతి, కె.శ్రీనివాస్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

**వీరవల్లిపాలెంలో..**

అయినవిల్లి: మండలంలోని వీరవల్లిపాలెం పీహెచ్‌సీ వద్ద ప్రపంచ మలేరియా దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. వైద్యులు మాట్లాడుతూ మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని, దోమల వ్యాప్తిని నిరోధించాలని, నిల్వ నీరు, మురుగు నీరు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, ఎల్‌టీ నరేష్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అంబాజీపేటలో..**

అంబాజీపేట: చలితో కూడిన జ్వరం వస్తే మలేరియాగా గుర్తించడంతో పాటు రోగులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి కె.శ్రీనివాస్ అన్నారు. జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబాజీపేట పీహెచ్‌సీ సీహెచ్ఓ బి.అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.

**ఆలమూరులో..**

ఆలమూరు: మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం జరిగింది. జిల్లా వైద్యారోగ్యశాఖ పిలుపు మేరకు కొత్తపేట ఎడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సుమలత ఆదేశాలతో ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులు కె.శ్రీకాంత్, డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యారోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి మలేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సీహెచ్ఓ ఎంఎస్ఎస్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవీవీ రాజా, సూపర్‌వైజర్లు, ఫార్మాసిస్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగుతో మెరుగైన జీవనం

రాజోలు: ప్రకృతి వ్యవసాయ సాగుతో మెరుగైన జీవనం కలుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు అన్నారు. శుక్రవారం తాటిపాక యూనిట్ పరిధిలో రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించారు. అలాగే రైతులకు అందించిన పీఎండీఎస్ విత్తనాలు వేసిన పొలాలను పరిశీలించారు. పీఎండీఎస్ విత్తనాల ద్వారా 30 రకాల మొక్కలు మొలకెత్తి భూమి గుల్లగా మారుస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా మహిళా రైతులకు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారన్నారు. ముఖ్యంగా పెరటి సాగుతో ఆరోగ్య వంతమైన కాయగూరల ఉత్పత్తి జరుగుతుందన్నారు. మండల వ్యవసాయధికారి వై.మధుబాబు, వీఏఏలు సాయి, అబ్బాస్, పోతురాజు ప్రసన్నకుమార్, రైతులు నేల తాతారావు, పిల్లి వెంకటేశ్వరరావు, దేవళ్ల మాణిక్యాలరావు పాల్గొన్నారు.


పీఎండీఎస్ విత్తనాలు వేసిన పొలాలను పరిశీలిస్తున్న బోసుబాబు

## మెరుగైన పారిశుధ్యంతో ఆరోగ్య రక్షణ

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందుకు వీలుగా ప్రతి శుక్రవారాన్ని పొడివారం (డ్రైడే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పడం ద్వారా మెరుగైన ఆరోగ్యం సాధించవచ్చని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు కె.శ్రీకాంత్, డి.సాయికిషోర్ అన్నారు. ఫ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రుబ్బురోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచించారు. దీనివల్ల క్రిమికీటకాలు దరి చేరవని, తద్వారా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. అనంతరం డ్రైడే ఆవశ్యకతను వివరిస్తూ గ్రామాల్లో ఆరోగ్య, ఆశ సిబ్బంది ఫ్రైడేను వివరిస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు.


ఆలమూరులో డ్రైడే ఫ్రైడే నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

## ఆయుర్వేద నిలయం సందర్శన

ఆలమూరు: మండలంలోని చింతలూరు ప్రఖ్యాత వేంకటేశ్వర ఆయుర్వేద నిలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టర్ ద్విభాష్యం శ్రీరామ్మూర్తిని కలుసుకుని సంస్థ తయారు చేస్తున్న ఔషధాలను అడిగి తెలుసుకున్నారు. నేటి ఆధునిక యుగంలో అటవీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వనమూలికలతో యంత్రాల సాయంతో ఔషధాలను తయారు చేయడాన్ని పరిశీలించారు. ఆయుర్వేద నిలయంలో పకడ్బందీగా నిర్వహిస్తున్న రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయుర్వేద నిలయం ప్రత్యేకతలను సంస్థ యాజమాన్యం వివరించింది.

## దళారులను నమ్మి మోసపోవద్దు

అంబాజీపేట: అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతు ప్రయోజనాలే లక్ష్యంగా ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ ప్రణాళికను చేపట్టి రైతాంగానికి గిట్టుబాటు ధరలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రైతులకు సూచించారు. మొసలపల్లిలో చేతికొచ్చిన ధాన్యం విక్రయాలకు సంబంధించి కల్లాలలో గోనె సంచుల్లో నింపుతున్న ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. గోనెసంచుల సరఫరాపై ఆరా తీసి, సంచుల్లో నింపిన ధాన్యం యొక్క తేమ శాతం, నాణ్యతను తరుగు శాతాలను రైతులను అడిగి తెలుసుకున్నారు హార్వెస్టింగ్ మెషీన్ల ద్వారా నూర్పిళ్లు చేశాక పశుగ్రాస వరిగడ్డి సేకరణ విధానాలపై ఆరా తీశారు. ధాన్యం సొమ్ములు కూడా రైతుల అభీష్టానికి అనుగుణంగా ఎటువంటి జాప్యాలకు తావు లేకుండా రెండు రోజుల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు ముక్తకంఠంతో జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ రెవెన్యూ పౌరసరఫరాల ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల భాగస్వామ్యంతో ధాన్యం సేకరణ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. రైతుల కష్టం దళారుల పాలు కాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్మడానికి వాట్సాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సమస్యలు తలెత్తినట్లయితే జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ సెల్ నంబర్లు 83094 32487, లేదా 94416 92275 నంబర్లలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు సంప్రదించి పరిష్కరించుకోవచ్చన్నారు.


మొసలపల్లిలో ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

## ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపు

సఖినేటిపల్లి: మండలంలోని ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించామని ఎంఈఓ-1 డి.కిషోర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించేందుకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో అర్హులైన చిన్నారులు ప్రైవేటు పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. కాగా ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అమలవుతున్న ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించే విధంగా చూస్తామన్నారు. అర్హులైన వారికి దరఖాస్తు విషయంలో సచివాలయాల్లోను, నెట్ సెంటర్లోను, విద్యాశాఖ కార్యాలయంలో దీనికి సంబంధించి హెల్ప్ డెస్క్ ఉందని, వివరాలకు మొబైల్ నంబర్లు 9948736606, 9866994771 సంప్రదించాలన్నారు.


ఎంఈఓ కిషోర్‌కుమార్

## ఆర్అండ్‌బీ రోడ్డుకు నాణ్యత పరీక్షలు

పి.గన్నవరం: ఏజీ రోడ్డు ఆధునీకరణ పనుల్లో భాగంగా పోతవరం వద్ద పునర్నిర్మిస్తున్న 360 మీటర్ల రోడ్డు పటిష్టత పనులకు ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో పాత రోడ్డును సుమారు 6 అడుగుల లోతు వరకూ తొలగించి పటిష్ట పరుస్తున్న విషయం విదితమే. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ బి.రాము, డీఈఈ జి.రాజేంద్రప్రసాద్, జేఈ కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్తాం

- పహల్గాం దాడిపై సర్వత్రా ఖండనలు
- మసీదుల్లో నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

రావులపాలెం: పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు జమ్మూ కశ్మీర్లో జరిపిన మారణకాండకు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని బీజేపీ రాష్ట్ర పదాధికారి, గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ తమలంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన నిర్వహించిన సమావేశంలో కశ్మీర్ కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించారు. త్వరలోనే భారత్ దీటైన సమాధానం చెప్పుందన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొవ్వూరు వెంకట కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గెద్దా వెంకటేశ్వరరావు, ఈశ్వర్‌రెడ్డి, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ముస్లింలు నగరంలో నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన నిర్వహించారు. మామిడికుదురు షియా జామియా మసీదు నుంచి గ్రామ పురవీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాజీ జై అంటూ నినాదాలు చేశారు. త్రివర్ణ పతాకంతో ముస్లింలు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.


కశ్మీర్ మృతులకు శాంతి కలగాలని రావులపాలెంలో మౌనం పాటిస్తున్న రామకృష్ణారెడ్డి తదితరులు

సఖినేటిపల్లి: మండలంలోని అంతర్వేదిపాలెం గ్రామ శివారు చెంగల్‌తోట ఏరియాకు చెందిన జామియా మసీదులో శుక్రవారం కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. మతగురువు, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ఇంతియాజ్ ఆధ్వర్యంలో వారంతా నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసనలో పాల్గొన్నారు.

కొత్తపేట: జమ్ముకశ్మీర్‌లోని పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని కొత్తపేటలో ముస్లింలు తీవ్రంగా ఖండించారు. స్థానిక కమ్మిరెడ్డిపాలెం జామియా మసీదులో శుక్రవారం ప్రార్థనలు సందర్భంగా మండల ముస్లిం, మైనార్టీ నాయకుడు షేక్ గౌస్ జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ప్రస్తావించారు. ఆయనతో పాటు ముస్లింలు అందరూ ముక్త కంఠంతో తీవ్రంగా ఖండిస్తూ పర్యాటకుల మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటనలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.


నగరంలో నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

అంబాజీపేట: పహల్గాం దాడి పిరికిపంద చర్య అని, కుల, మతాలు అడిగి మరీ కిరాతకంగా వ్యవహరించిన ఉగ్రమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇందాదుల్ ముస్లిమీన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీ అన్నారు. అంబాజీపేట మసీదులో జుమ్మా నమాజ్ అనంతరం కాశ్మీర్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం ముస్లింలు నిరసన నిర్వహించారు. విహారయాత్ర కోసం వెళ్లిన పర్యాటకులపై ఈ విధంగా దాడులు చేయడంపై నిరసన తెలుపుతూ ముందు ముందు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.


అంబాజీపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

### వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం


అంతర్వేదిలో నిర్వహిస్తున్న స్వామి కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో శుక్రవారం ఆర్జిత సేవగా స్వామివారి శాంతి కల్యాణం, బహుళ ద్వాదశి తిథి నాడు అర్చకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని కల్యాణ మండపంలో ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణం, విష్వక్సేన పూజతో అర్చకులు ప్రారంభించారు. వేదమంత్రాలతోను, మంగళ వాయిద్యాల నడుమ కనుల పండువగా ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యాన స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, అర్చకుడు పెద్దింటి వేంకట శ్రీనివాస్ ఈ కల్యాణం వైభవంగా నిర్వహించారు. అంతర్వేది ఆలయంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### చట్టాలపై అవగాహనకు ఉద్యోగులకు రాత పరీక్ష

కొత్తపేట: భూ పరిపాలన అంశాల్లో అధునాతన చట్టాలు, సాంకేతికతపై రెవెన్యూ, సర్వే సిబ్బంది అవగాహన కల్పించనున్నట్టు స్థానిక ఆర్డీఓ పి.శ్రీకర్ తెలిపారు. రెవెన్యూ ఉద్యోగులకు ముఖ్యమైన చట్టాలపై అవగాహనకు శుక్రవారం రాత పరీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే ఉద్యోగులకు ఆయా విభాగాల్లో ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వచ్చే నెల 5న రెవెన్యూ క్విజ్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు కొత్తపేట డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజోలు: రెవెన్యూ సిబ్బందికి సర్వే నిర్వహణ అంశాలపై పోటీ పరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, సర్వేయర్, రెవెన్యూ సిబ్బందికి పోటీలు నిర్వహించామని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. మొత్తం 34 మంది హాజరయ్యారని వారిలో 8 మంది ఎంపిక చేసి జిల్లా పోటీలకు పంపిస్తామన్నారు.

### లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలి


మామిడికుదురులో లితీష్ వర్ధన్‌ను సన్మానిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ రాంబాబు

మామిడికుదురు: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని జెడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు సూచించారు. మామిడికుదురుకు చెందిన నయినాల లితీష్ వర్ధన్ 582 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చూపారు. అతడ్ని శుక్రవారం రాంబాబు సన్మానించారు. మగటపల్లి జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు దొడ్డా కుమార్‌మణికంఠ, బొంతు దుర్గాసాయిశ్రీ, షేక్ హబీబ్ సానియా, ఉత్తమ ప్రతిభ చూపారు. వారిని కూడా రాంబాబు సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానికులు పాల్గొన్నారు.

### తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఆలమూరు: వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రామచంద్రపురం ఇన్‌చార్జి డీఎల్‌పీఓ, స్థానిక ఎంపీడీఓ ఎ.రాజు, కొత్తపేట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.రవికుమార్ అన్నారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పి.పద్మ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో సురక్షిత తాగునీరు, పైప్‌లైన్‌లకు మరమ్మతులు, కుళాయిల ఏర్పాటు అనే అంశంపై డీఈ రవికుమార్ సమగ్రంగా వివరించారు. అలాగే గ్రామాల వారీగా తాగునీటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చేతిపంపులన్నింటినీ వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అలాగే గ్రామాల్లో చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పథకంలో అసంపూర్తి పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ రాజు పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శులు కె.మోక్షాంజలి, డి.సాయిప్రసాద్, ఎస్.వీ రాజు, చిక్కాల వీరమాత, వి.వేణి, జె.అయ్యన్న, సీహెచ్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల అ'పూర్వ' కలయిక


కొత్తూరులోని పూర్వ విద్యార్థుల కలయిక

ఆలమూరు: ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో శుక్రవారం పూర్వ విద్యార్థుల కలయిక జరిగింది. 2003-04లో పదోతరగతి చదివిన 28 మంది విద్యార్థులు ఒక చోట సమావేశమై గత స్మృతులను నెమరవేసుకున్నారు. నాటి విద్యార్థుల జీవితాలలో మార్పు తీసుకువచ్చిన ప్రిన్సిపాల్ బొబ్బా ఆదినారాయణతో పాటు నాటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేశారు.